# 92. (177)

## “దేవుడు నమ్మకమైనవాడు ” 1 కొరింథీ 10:13

పల్లవి: నమ్మకమైన నా ప్రభు నిన్ను నే స్తుతింతును - నిన్ను నే స్తుతింతును

1. కరుణతోడ పిల్చియు - స్థిరపరచి కాపాడిన స్థిరపరచిన నా ప్రభున్ - పొగడి నే స్తుతింతును ॥నమ్మ॥
2. ఎన్నోసార్లు నీ కృపన్ - విడిచియుంటినో ప్రభు మన్ననతోడ నీ దరిన్-చేర్చి నన్ క్షమించితివి ॥నమ్మ॥
3. కృంగియుండు వేళలో - పైకి లేవనెత్తితివి భంగపర్చు సైతానున్ - గెల్చి విజయమిచ్చితివి ॥నమ్మ॥
4. నాకాశ్రయ శైలమై - కోటగా నీవుంటివి ప్రాకారంపు యింటివై - నన్ను దాచియుంచితివి ॥నమ్మ॥
5. సత్య సాక్షివైయుండి - నమ్మదగిన వాడవై నిత్యుడౌ మా దేవుడా - ఆమేనంచు పాడెద ॥నమ్మ॥